



రీ సర్వేలో భూ సమస్యలు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలో అటవీ అధికారులు భాగస్వాములై ఆయా భూముల వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఒ. ఆనంద్ కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో అటవీ, వన్యప్రాణుల రక్షణపై సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తొలుత సమావేశ ఉద్దేశ్యాలను జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్ భాషా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ వివాదాల విషయమై రెవెన్యూ, అటవీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీసర్వే లో అవసరమైన గ్రామాల్లో అటవీ అధికారులు సైతం హాజరై భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల న్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఆర్డీవోలు అనూష, పావని, వంశీకృష్ణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

జనసేన'కు సేనాధిపతి కరువు..!

జనసేన పార్టీకి జిల్లా నాయకత్వం లేకుండానే సాగిపోతోంది. కేవలం అభిమానులతో చక్కబెట్టేస్తున్నారు. రాజకీయ పార్టీ ఏర్పాటు జరిగి 12 సంవత్సరాలు గడుస్తున్నా రాజకీయపార్టీల లక్షణాలు కనిపించడం లేదు. తొలిసారి అధికారపార్టీలో భాగస్వాములు అయినప్పటికీ జిల్లాలో పార్టీని నడిపే నాయకుడు లేకుండానే ముందుకు పోతున్నారు. కొందరు అభిమానులు, రాజకీయాలపై అవగాహన లేని కొందరు వ్యక్తులతో చక్కబెట్టేస్తున్నారు. గ్రూపుల పోరుతో, నాయకత్వ లేమితో జనసేన పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఎన్నికలకు ముందు ఉన్న జిల్లా నాయకుడు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి జిల్లా పార్టీని నడిపే నాయకుడిని ఎంపిక చేసే పరిస్థితుల్లో ఆపార్టీ అదినేత పవన్‌కళ్యాణ్ ఉన్నారు. అధికారంలో ఉండడంతో ఏదో పార్టీ ఉన్నట్లు నడిపేస్తున్నారు. ఇది ఇలానే కొనసాగితే జనసేన ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జిల్లాలో బలమైన నాయకులు, క్యాడర్ కనిపించడం లేదు. నేడు ఆపార్టీ అవిర్భావ సభ జరుగుతోన్న వేళ పార్టీకి సేనాపతిని అధినేత ప్రకటిస్తారా లేదా చూడాలి. తిరుపతి జిల్లా నాయకత్వాన్ని ప్రకటించిన ఆపార్టీ నెల్లూరును గాలికొదిలేస్తున్నారనే విమర్శలున్నాయి..

◆సంస్థాగతంగా బలహీనం

◆అభిమానులతో సర్దిపెట్టేసోన్న అధినేత

◆నేడు ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో జనసేన పార్టీకి బలమైన లీడర్, క్యాడర్ కలిగిన జిల్లాగా నెల్లూరు ఉండాల్సి ఉంది. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, ఆయన సోదరులు సినీనటులు చిరంజీవి, నాగబాబు ఇక్కడే చదువుకున్నారు. జిల్లాపై కొంత అవగాహన ఉండే అవకాశాలున్నాయి. 12 సంవత్సరాల క్రితం ఆపార్టీ ఏర్పాటు జరిగినప్పుడు కొందరు అభిమానులు మాత్రమే చిన్న చిన్న గ్రూపులుగా ఉన్నారు. కేవలం సినీనటులు వచ్చిన సమయంలో జనం రావడం తప్ప, పెద్ద పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఆపార్టీకి లేదు. పార్టీలో ఉన్న కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ఎన్నికల ముందు వరకు హడావుడి చేశారు. ఏడాది పాటు ఇంటింటికి జనసేన కార్యక్రమం నిర్వహించారు. అటు తరువాత గ్రూపుల బెడదలో పార్టీని వీడి వెళ్లిపోయారు. అప్పుడుకాస్త అక్కడక్కడా ఆపార్టీ కార్యక్రమాలు నిర్వహించారు. రాజకీయ అవగాహన లేకపోయినా అమెరికా నుంచి వచ్చిన మనుక్రాంత్‌రెడ్డి కొద్దిరోజులు హడావుడి చేశారు. 2024 ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రచారం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి సీటు రాకపోవడంతో రాత్రికి రాత్రే జిల్లా అధ్యక్షపదవికి రాజీనామా చేసి వైసిపి చెంతకు చేరారు. నగరంలో ఓ మోస్తరు పేరున్న వినోద్‌రెడ్డి, మనుక్రాంత్‌రెడ్డి ఇద్దరు జనసేన పార్టీకి దూరమయ్యారు. అప్పటి నుంచి కొందరు అభిమానులు అడపాదడపా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. నెల్లూరు జిల్లా వ్యాపితంగా పవన్‌కళ్యాణ్‌కు అప్పుడు మేములపాటి అజయ్‌కుమార్. నెల్లూరుపై కొంత దృష్టిపెట్టారనే చెప్పారు. స్థానికుడు కావడం, కొంత పరిచయాలు ఉండడంతో అప్పుడప్పుడు పార్టీ కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. నెల్లూరు కోటాలో ఆయనకు హౌసింగ్‌బోర్డు ఛైర్మన్‌గా అవకాశం ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పుడప్పుడు కనిపించే ఆపార్టీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చేరాక నత్తనడక సాగుతోంది. పార్టీని సంస్థాగతంగా బలపరిచే పని ఆపార్టీ చేయడం లేదనే విమర్శలున్నాయి.

జనసేనకు సేనాధిపతి కరువు..!

కూటమి ప్రభుత్వంలో ప్రదాన భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీకి నెల్లూరు జిల్లాలో పార్టీని నడిపించే నాయకుడు దొరకడం లేదు. ఆపార్టీ సంస్థాగతంలో ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఒక రాజకీయపార్టీగానూ, ఉద్యమ పార్టీగానూ బలపడే పరిస్థితులు కనిపించడం లేదు. బలమైన నాయకుడు ఆపార్టీకి దొరకడం లేదు. ప్రస్తుతం ఉన్నంతలో బిసి నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ కొంత యాక్టీవ్‌గా కనిపిస్తున్నారు. గతంలో ఆయనకు రాజకీయ అనుభవం ఉంది. కాంగ్రెస్, టిడిపి, వైసిపిలో పనిచేశారు. కార్పొరేటర్‌గా పలుమార్లు విజయం సాధించారు. ఇప్పుడు ఆపార్టీ కొంత ఉత్సాహంగా కనిపిస్తున్నారు. మాగుంట లేఅవుట్‌లో కార్యాలయం ఏర్పాటుచేసి, అప్పుడప్పుడు కార్యక్రమాలు చేపడుతున్నారు. అజయ్‌కుమార్ ఇటీవల కాలంలో జిల్లాలో కొంత దృష్టిపెట్టినా నాయకత్వ ఎంపికలో ఆపార్టీ వెనుకడుగు వేస్తున్నారు. ఇటీవల సీనియర్ రాజకీయ నేత ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పవన్ కళ్యాణ్‌ను కలిసి వచ్చారు. నగరంలో జి.కిషోర్, సంజయ్ ఇద్దరు యువ నాయకులు అప్పుడప్పుడు హల్‌చల్ చేస్తున్నారు. జిల్లాలో చెప్పుకోదగ్గ ఒక్క నాయకుడు ఆపార్టీలో కనిపించడం లేదు. నగరాల్లో కొందరు అభిమానులు అక్కడక్కడా కనిపిస్తున్నా, గ్రామీణ ప్రాంతాల్లో మూడో పార్టీ ఊసే ఎక్కడా దర్శనం ఇవ్వడం లేదు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులు కావడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెండాపట్టుకొని బయటకు వచ్చే పరిస్థితులు కనిపిండచడం లేదు. ఉన్నంతలో పార్టీ కమిటీ ఏర్పాటు చేయడంలోనూ ఆపార్టీ అధిష్టానం వెనకడుగు వేస్తుంది. ఇలానే కొనసాగితే సంస్థాగతంగా ఆపార్టీ మరింత వెనుక బడుతుందని ఆపార్టీ నేతలే ఉంటున్నారు. పార్టీలో ఉన్న గ్రూపుల బెడద కారణంగా పవన్‌కళ్యాణ్ ఎలాంటి నిర్ణయమూ తీసుకోవడం లేదని తెలుస్తోంది. తిరుపతి జిల్లా కమిటీ ప్రకటించారు. నెల్లూరు జిల్లాను మాత్రం గాలికొదిలేశారనే విమర్శలున్నాయి. నేడు ఆపార్టీ అవిర్భావ సభల పిఠాపురంలో భారీగా ఏర్పాటు చేశారు. జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిపోయారు. చుక్కాని లేని నావగా జనసేన పార్టీ పరిస్థితి నెల్లూరులో తయారైంది. సభ తరువాతైనా పార్టీ నాయకత్వాన్ని బలపర్చుతారా లేదా చూడాలి.

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో రచ్చ..రచ్చ..

వైసిపి, టిడిపిలోకి ఫిరాయించిన సభ్యుల మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యల పరిష్కారానికి, నగరాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన తీర్మానాలపై సుదీర్ఘమైన చర్చలు నిర్వహించాల్సిన కౌన్సిల్ సభ్యులు విస్మరించి దూషణలు పర్వంతో... వాగ్వివాదాలకు దిగారు. కార్పొరేటర్లు తాము ప్రజాప్రతినిధులమన్న విషయాన్ని మరిచి, మహిళా కార్పొరేటర్లు ఉన్నారన్న ఆలోచన మరిచి, సర్వసభ్య సమావేశ మందిర గౌరవానికి భంగం కలిగే విధంగా వ్యవహరించారు. సమావేశ మందిరంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. సభ్యులందరికీ సర్ది చెప్పి ప్రశాంత వాతావరణం నెలకొల్పారు. నగరపాలక సంస్థలో మేయర్ స్రవంతి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అజెండాలోని అంశాలను ప్రస్తావించారు. వెంటనే వైసిపి కార్పొరేటర్లు నాగార్జున, బొబ్బల శ్రీనివాస యాదవ్‌లు డిప్యూటీ మేయర్ ప్రసంగానికి అడ్డుతగులుతూ సర్వసభ్య సమావేశంలో తమ డివిజన్ల పరిధిలోని పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాటిపై ప్రస్తావించిన అనంతరం అజెండాలోని అంశాలపై మాట్లాడాలని పట్టుపట్టారు. ఈ సందర్భంలో పలువురు వైసిపి కార్పొరేటర్లు, వైసిపి ఫిరాయింపు కార్పొరేటర్లకు మధ్య తీవ్రమైన వాగ్వివాదం జరిగింది. ఆదే సమయంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ సైతం ప్రజలసమస్యలపై చర్చలు నిర్వహించాలని, నగరంలో దోమలు బెడద అధికంగా ఉందని డిమాండ్ చేశారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ , మేయర్ ,అధికారులు జోక్యంతో సభ్యులు శాంతించారు. అన్ని డివిజనుల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 68 మెయిన్ అజెండా, 15 సప్లిమెంటరీ అజెండా, 8 టేబుల్ అజెండాలుగా మొత్తం ప్రవేశపెట్టిన 91 తీర్మానాలను అజెండాగా ప్రకటించగా, అందులో 2 వాయిదా పడగా, 89 తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించారు.



సర్దిచెబుతున్న డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్

ఎంఎల్‌సిగా 'బీద' ఎన్నిక..!

29 తర్వాత ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌సి బీద రవిచంద్ర శాసన మండలి సభ్యులు ఎన్నికయ్యారు. రాష్ట్రంలో ఖాళీ అయిన ఐదు ఎంఎల్‌సి స్థానాలకు గత నెల 24న నోటిఫికేషన్ విడుదల చేశారు. అందులో బాగంగా ఐదు మంది నామినేషన్ దాఖలు చేశారు. ఎంఎల్ఎ కోటాలో బీద రవిచంద్రకు టిడిపి అదినేత చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారు. ఈనెల 10న ఆయన శాసనమండలిలో నామినేషన్ దాఖలు చేశారు. ఐదు స్థానాలు ఐదు నామినేషన్లు మాత్రమే రావడంతో గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వనితరాణి, అధికారంగా ప్రకటించారు. ఎంఎల్‌సిగా అధికారంగా ఎన్నిక`య్యారు. ప్రస్తుతం కొనసాగుతోన్న సభ్యులకు ఈనెల 29 వరకు గదవు ఉండడంతో ఆటు తరువాత నూతన సభ్యుల చేత ప్రమాణస్వీకారం ఉండనుంది.



బీద రవిచంద్ర

నగరాభివృద్ధికి కృషి : మేయర్

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజా ప్రతినిధులందరి సహకారంతో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల పర్యవేక్షణలో నగరాన్ని అభివద్ధి పథంలోకి నడిపిస్తామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. మేయర్ స్రవంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర పాలక సంస్థ అన్ని డివిజన్ల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 68 మెయిన్ అజెండా, 15 సప్లిమెంటరీ అజెండా, 8 టేబుల్ అజెండాలుగా మొత్తం ప్రవేశపెట్టిన 91 తీర్మానాలను అజెండాగా ప్రకటించగా, అందులో 2 వాయిదా పడగా, 89 తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించారు. మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణ పనులు ప్రణాళికాబద్ధంగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటున్నామన్నారు. డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, సయ్యద్ తహసీన్, నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ సూర్య తేజ ఉన్నారు.



మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

'ఇఇఎఫ్ఐ' జాతీయ ఉపాధ్యక్షులుగా సూరిబాబు

ప్రజాశక్తి-నెల్లూరు :ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) జాతీయ 10వ మహాసభలు ఈ నెల 10 నుంచి 12వ తేది వరకు కేరళలోని త్రివేంద్రంలో నిర్వహించారు. మహాసభల చివరి రోజు ఆల్ ఇండియా నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఈఈఎఫ్ఐ ఆల్ ఇండియా ఉపా ధ్యక్షులుగా దుగ్గిరాల సూరిబాబును ఎన్నికయ్యారు. ఇప్పటికే దుర్గిరాల సూరిబాబు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసా గుతున్నారు. ఈఈఎఫ్ఐ వర్కింగ్ కమిటీలో ఈ సుదర్శన్ రెడ్డి, జే రాజశేఖర్ లకు స్థానం దక్కగా కౌన్సిల్ సభ్యులుగా ఎల్ రాజును, బి సుమన్ ను ఏపీ నుండి ఎన్నుకున్నారు. వీరి ఎన్నికపై యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు వి సత్యనా రాయణ, జె శ్రీనివాసులు, డి వెంకటేశ్వరరావు, సి హెచ్ నాగ బ్రహ్మాచారి, పి పెంచల ప్రసాద్, కే అజరత్తయ్య, వి సుధాకర్ రావు, ఎస్ కే జాకీర్ హుస్సేన్, జి మహేష్, జిల్లా నాయకులు ఏ హరి నారాయణ, జి నాగయ్య, ఎం సురేంద్ర, ఎం దయాకర్, టి రామయ్య, జి భాస్కర్, నాగరాజు, ఏ రాజా మోహన్ అభినందించారు.



డి సూరిబాబు

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తమకు పని ఒత్తిడిని తగ్గించాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. వివిధ రకాల సచివాలయ సర్వేలు, పంచాయతీకి సంబంధించిన అనేక పనుల కారణంగా తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలకు సేవలు అందిం చడంలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిపారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి పని ఒత్తిడిని తగ్గిం చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపి డిఒను కార్యదర్శులు కోరారు. పంచాయతీ కార్యదర్శులంతా పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

కవయిత్రి మొల్లకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :ఆరు శతాబ్దాల కిందట శాలివాహన కుమ్మర ఆడబిడ్డ మొల్ల రచయితగా చరిత్ర సష్టించటం ఆ సామాజిక వర్గానికి గర్వకారణం అని శాలివాహన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అద్దంకి సుబ్బారావు పేర్కొన్నారు .ఆరు శతాబ్దాల కిందటే సంస్కతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన మొదటి కవయిత్రి మొల్ల అన్నారు. మొల్ల జయంతి కార్యక్రమం పట్టణంలోని డాక్టర్ ఉప్పుటూరి వెంకయ్య నేత్ర వైద్యశాల ప్రాంగణంలో శాలివాహన సంఘ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కలికివాయి కష్ణ ,అద్దంకి మాల్యాద్రి ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాలివాహన సంఘ రాష్ట్ర ఉపా ధ్యక్షులు అద్దంకి సుబ్బారావు హాజరయ్యారు. అనంతరం మొల్ల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి ఆమె గొప్పతనం గురించి కొనియాడారు. అద్దంకి సుబ్బారావు మాట్లాడుతూ సూత్ర వర్గాలకు పురుషులకు సైతం విద్య దూరంగా ఉన్న నాటి సామాజిక పరిస్థితుల్లో ఒక వెనకబడిన వర్గంలో జన్మించి సంస్కతం అభ్యసించి తెలుగులో మొట్టమొదటిసారిగా రామాయణాన్ని అనువదించిన ఘనత మొల్లకే దక్కుతుందన్నారు. డాక్టర్ ఉప్పుటూరి వెంకయ్య ,సిహెచ్ మాల్యాద్రి, అముదాలపల్లి వెంకటేశ్వర్లు ,ఆముదాలపల్లి మాల్యాద్రి, ఉపాధ్యాయులు రమణయ్య ,ఉప్పుటూరు మాధవరావు ఉన్నారు.



మొల్ల చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

పర్యాటక కేంద్రంగా బారాషాహిద్ దర్గా

ప్రజాశక్తి-నెల్లూరు

గొప్ప పర్యాటక కేంద్రంగా బారాషాహీద్ దర్గాను అభివద్ధి చేసేందుకు కషి చేస్తామని కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. బుధవారం సాయంత్రం బారాషహీద్ దర్గా ఉత్తర, దక్షిణ ముఖద్వారాల నిర్మాణ పనులకు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ సూర్యతేజతో కలిసి కలెక్టర్ శంకుస్థాపన చేశారు.కలెక్టర్ మాటా ్లడుతూ జిల్లాలో నుడా, మున్సిపల్ కార్పొరేషన్‌లో అందు బాటులో వున్న నిధులను వినియోగించి దర్గా ఆర్చి నిర్మాణ పనులు మొదలు పెడు తున్నట్లు చెప్పారు. దక్షిణ భారత దేశంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా బారాషహీద్ దర్గా సమగ్ర అభివద్ధికి పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి టూరిజం డిపార్టుమెంటుకు పంపనున్నట్లు చెప్పారు. దర్గాలో మసీదు నిర్మాణానికి ముఖ్యమంత్రి గారు మంజూరు చేసిన 5కోట్ల నిధుల మంజూరుకు కూడా కషిచేస్తున్నట్లు చెప్పారు.



పల్లెపాళెం వంతెనను పునరుద్ధరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట :

కలెక్టర్ స్పందించి గంగపట్నం పల్లెపాలెం వంతెనను వెంటనే పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గంగపట్నం వంతెనను సిపిఎం నేతలతో కలిసి మూలం రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లిపాలెం గ్రామస్తులతో మాట్లాడి వంతెన సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరం వచ్చిన వరదల్లో బకింగ్ హామ్ కెనాల్ పై ఉన్న వంతెన కూలిపోవడం జరిగిందని. అప్పటినుంచి ఏ ప్రభుత్వం పల్లెపాలెం వాసుల సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు, నిత్యం రొయ్యలు సాగు చేసే రైతులు వంతెన లేక అవతలకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చనిపోయిన వారిని శ్మశాన వాటికకు తీసుకెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పలుమార్లు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో 10 కోట్ల రూపాయలు మంజూరు చేసినప్పటికీ ఇప్పటికీ బ్రిడ్జి నిర్మాణం కార్యరూపం దాల్చలేదని వాపోయారు. కాలువ దాటుతున్న నేపథ్యంలో అనేకమార్లు ప్రమాదంలో జరిగాయని, వంతెన లేకపోవడంతో వేటకు వెళ్లిన చేపలను సైతం విక్రయించేందుకు మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ జోక్యం చేసుకొని నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలోని మండలంలోని మరో ప్రధాన సమస్య అయినా ముదివర్తి ,ముదివర్తి పాలెం కాజ్వే ప్రభుత్వాలు మారుతున్న ఎక్కడున్నా పనులు మాత్రం అక్కడే ఉన్నాయన్నారు. వీటిపై కూడా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి కాజ్వే నిర్మాణం చేపట్టి ప్రజలకు మేలు చేయాలని కోరారు. మైపాడును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టివివి ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, గంగపట్నం సిపిఎం కార్యదర్శి వెన్ను వేణు, శివకోటయ్య ,ఖాదర్ బాషా పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :సిపిఎం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా గురువారం 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ నందు స్థానిక శాఖ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలను ప్రారంభించడం జరిగింది. అనేకమంది ప్రజలు అనేక రకాల సమస్యలను సిపిఎం దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు రఫీ అహ్మద్ కంటే కోటేశ్వరరావు తిరుపాలు గాంధీ నగర్ శాఖ కార్యదర్శి జావీద్ వి మాలకొండ రెడ్డి నగర్ శాఖ కార్యదర్శి రాజా రామచంద్ర రెడ్డి నగర్ శాఖ కార్యదర్శి హజరత్ అయ్యా మహిళా శాఖ కార్యదర్శి జాకిర సిపిఎం నాయకులు గౌస్ పీర్ ఉన్నారు.



29వ డివిజన్‌లో..

గుడ్లూరులో పారిశుధ్యం అస్తవ్యస్తం

అమలు కాని 'స్వచ్ఛాంధ్ర' లక్ష్యాలు

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

ఇటీవల కందుకూరు నియోజకవర్గంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గాన్ని చెత్తరహిత నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని సిఎం చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు సందేశమిచ్చారు. అయితే గుడ్లూరు సర్పంచ్ శంకర్ ఆ దిశగా పనిచేయడం లేదని, గ్రామ అభివద్ధి గురించి పట్టించు కోవడం లేదని, చెత్త గురించి చెత్త నుండి సంపదను సష్టించే కార్యక్రమాలను చేపట్టడం లేదని గ్రామస్తులు పెదవివిరుస్తున్నారు. గుడ్లూరు మండల కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది. గుడ్లూరు నుంచి తెట్టు వెళ్లే రహదారి మార్గం వెంబడి చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. గుడ్లూరు నుంచి మొగుల్లూరు వెళ్లే రహదారి మార్గంలోనూ పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది. గుడ్లూరు ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఎదురు ఉన్న గుంటలో జంతు కళేబరాలను పడేయటం వల్ల భరించలేని దుర్గంధం వెదజల్లుతోంది. తహశీల్దార్, ఎంపిడిఒ తదితర ఆఫీసుల చుట్టూ పందులు స్వైర విహారం చేస్తున్నప్పటికీ అధికారులు ఉదాసీనంగా వ్యవహ రిస్తున్నారు. పారిశుధ్యం నిర్వహణ ఇలా ఉంటే ప్రజారోగ్యం ప్రమాదంలో పడే ప్రమాదముందని ప్రజలు ఆందోలన చెందుతున్నారు.సిఎం ఆదేశాలను గుడ్లూరు సర్పంచ్ శంకర్ ఇప్పటికైనా పాటించి పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకుని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు ముందడుగు వేయాలని గుడ్లూరు గ్రామ సిపిఎం నాయకులు దామ కిష్టయ్య, నేలటూరు తిరుపాలు డిమాండ్ చేశారు.




26 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం పరీక్ష కేంద్రానికి 453 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షా కేంద్రాన్ని సిట్టింగ్ స్క్వాడ్ అధికారి బి. హనుమంతరావు గురువారం సందర్శించి బోర్డు నిబంధనల మేరకు పరీక్షలు జరుగుతున్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, డిపార్ట్మెంటల్ అధికారి .కే.వి.నరసింహం పరీక్షలు నిర్వహించినట్లు చీఫ్ సూపరింటెండెంట్ షేక్ నాగూర్ తెలిపారు.

'టిఆర్‌ఆర్'లో ఆడిట్

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 23 -24 , 24-25 విద్యా సంవత్సరాలకు గానూ కళాశాలలో నిర్వహించిన ఎకడమిక్, బోధన అభ్యసన, పరిశోధన, అవస్థాపన సౌకర్యాలు, విద్యార్థుల పురోగతి, పరిపాలన, హరితావరణం తదితర కార్యకలాపాల పై కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి చెందిన డాక్టర్ జయకుమారి , ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి చెందిన డాక్టర్ మాణిక్య రావులు గురువారం పరిశీలించారు. అకాడమిక్ అడ్వైజర్స్ వివిధ విభాగాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. కళాశాల యొక్క పురోగతిని, అధ్యాపకుల యొక్క గైడెన్స్, విద్యార్థుల యొక్క సజనాత్మకతను మెచ్చుకున్నారు. కళాశాల పరిశోధనా విభాగంలో మరింత పురోగతి సాధించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, అకడమిక్ అడ్వైజర్స్ యొక్క సలహాలను పాటించి విద్యార్థులకు మరింత మెరుగైన విద్యాబోధన అందిస్తామని తెలిపారు. అకాడమిక్ ఆడిట్ కోసం కృషి చేసిన అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.



'అజయ్' పథకానికి ఎంపికైన

ప్రభుత్వ బాలికల వసతి గృహం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో నూతన ఎస్‌పసి బాలికల వసతి గహ నిర్మాణం జరగనుంది. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కషి ఫలితంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తోడ్పాటుతో కందుకూరు పట్టణంలో ఉన్న ఎస్‌సి బాలికల వసతిగహం ప్రధానమంత్రి అజయ్ (ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన) పథకానికి ఎంపికైంది. నూతన భవనాల నిర్మాణం మౌలిక సదుపాయాల కల్పన, అధునాతన వంటశాల, ప్రహరీ గోడల ఏర్పాటుకు 3.30. కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులు త్వరలో విడుదల కానున్నాయి. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కషి ఫలితంగా అజయ్ పథకానికి కందుకూరులో ఉన్న బాలికల వసతిగహం ఎంపీక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

5,864 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

జాయింట్ కలెక్టర్ కార్తీక్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 5864.600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం 927 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అము ్మకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే 48 గంటల లోగానే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసు కోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ధాన్యం కోతలు ఎక్కువగా జరగడం వలన ప్రకాశం జిల్లా రైస్ మిల్లులను కూడా మన జిల్లాలోని కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట, అల్లూరు, బుచ్చిరెడ్డిపాలెం మండలాలకు అనుసంధానం చేసి ఇక్కడి ధాన్యం సేకరణను ఆ మిల్లులకు పంపడానికి ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకున్నట్లు తెలిపారు.



సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -సైదాపురం :మండలంలోని చాగణం రాజుపాలెం సచివాలయాలను సైదాపురం ఎంపిడిఒ పురుషోత్తం శివ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న అన్ని సర్వేలకు సంబంధించి సిబ్బందికి ఉన్న సందే హాలను జిల్లా మానిటరింగ్ టీమ్ ద్వారా సందేహ నివత్తి చేశారు. మరింత సమర్థవంతంగా సర్వే నిర్వహించడానికి సూచనలు చేశారు.

'అపోలో' ఆస్పత్రిలో

కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతం

ప్రపంచ కిడ్నీ దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు :అపోలో స్పెషాలిటీ హాస్పిటల్లో 100కి పైగా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించామని వారంతా పూర్తి ఆరోగ్యంగా జీవిస్తున్నారని అపోలో హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, నెఫ్రాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఎకె చక్రవర్తి, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ బి. మస్తాన్ వలి వెల్లడించారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా హాస్పిటల్ లో గురువారం మీడియాతో మాట్లాడారు. రక్తాన్ని వడపోసే కిడ్నీలు దెబ్బతింటే దాని ప్రభావం శరీరమంతా ఉంటుందన్నారు. వివిధ వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. కిడ్నీకి సమస్య తలెత్తిన వెంటనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమయ్యే అవకాశముందన్నారు. ప్రతి 10 మందిలో ఒకరికి కిడ్నీ సమస్య ఉంటుందన్నారు. సాధారణ వ్యక్తుల కంటే కిడ్నీ సమస్యలు ఎదుర్కొంటున్న వారిలో భావోద్వేగాలు ఎక్కువగా ఉన్నవారిలో ఉన్నట్లు అధ్యయనంలో గుర్తించినట్లు డాక్టర్ శ్రీ రామ్ సతీష్, డాక్టర్ ఎకె చక్రవర్తి, డాక్టర్ మస్తాన్ వలి వెల్లడించారు. కిడ్నీ సమస్యలు ఎదుర్కొనే వారికి గుండెపోటుతోపాటు, ఇతర స్ట్రోకులు, ఫ్రాక్చర్స్ వచ్చే అవకాశముందన్నారు. కిడ్నీ సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే ఇతర జబ్బులు సోకకుండా ఉంటాయన్నారు. షుగర్, అధిక రక్తపోటు, ఊబకాయం సమస్యలతో బాధపడే వారికి కిడ్నీ సమస్యలు అధికంగా వస్తాయన్నారు.. పరిశు భ్రమైన మంచినీరు తాగడం మూలంగా కిడ్నీ సమస్యలు దూరమవుతాయన్నారు. జనాభాలో 10 శాతం మంది ప్రజలు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని, దీనిపై ప్రభుత్వం ఆలోచించి, కిడ్నీ సమస్యలను ముందుగానే గుర్తించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కిడ్నీ సమస్యల చికిత్సతో పాటూ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు అపోలో హాస్పిటల్ లో అనుభవజ్ఞులైన వైద్యులతో పాటూ అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, కిడ్నీ రోగులు అపోలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు

బాల భవిత కేంద్రంలో వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :బాల భవిత కేంద్రంలో మానసిక రుగ్మతలు, అంగవైకల్యం కలిగిన చిన్నారుల రాకపోకల ప్రయాణాల కోసం శుక్రవారం జిల్లా వైద్యశాల ఆర్ఎంఒ డాక్టర్ ఉషా సుందరి జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు.. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఇక్కడ అందిస్తున్న చికిత్స ద్వారా ఎందరో మెరుగైన ఫలితాలు పొందుతున్నారన్నారు.. అంగవైకల్యం, మానసిక సమస్యలతో ఉన్న చిన్నారులను వైద్యశాలకు తీసుకువచ్చేందుకు చాలా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం వీరి రాకపోకల కోసం బాల భవిత వాహనాన్ని నేటి నుండి ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్, జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆర్ఎంఒ ఉషా సుందరి,చిన్న పిల్లల వైద్య నిపుణులు, బాల భరత కేంద్రం ఇన్‌ఛార్జి దినకర్, మెడికల్ ఆఫీసర్ ఓంకార్ నాథ్ తదితరులు హాజరయ్యారు.

కిడ్నీ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని మార్చి13 ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న అపోలో డయాలసిస్ సెంటర్లో మేనేజర్ సురేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ శేషరత్నం, ఆర్ ఎం ఓ ఉషా సుందరి ప్రత్యేక హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ థీమ్ డిటెక్ట్ ఎర్లీ, ప్రొటెక్ట్ కిడ్నీ గురించి అందరూ జాగ్రత్తలు పాటించాలని కిడ్నీ వ్యాధులను ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వాటి బారి పడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.కార్యక్రమంలో ఏ ఓ శ్రీనివాసులు రెడ్డి, అపోలో మెడికల్ ఆఫీసర్ అనూష, ఆత్మకూరు అపోలో డయాలసిస్ క్లినిక్ మేనేజర్ సురేంద్ర బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ ,ఆశా వర్కర్లు, సిబ్బంది. పాల్గొన్నారు.



'డిబిఎస్' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-కావలి:స్థానిక డి.బి.ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం చెన్నయ్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ ఎలక్ట్రానిక్స్ కంపెనీ "మదర్ సన్ ప్రయివేట్ లిమిటెడ్" కంపెనీ ఉద్యోగ ఎంపిక నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఈ.సీ.ఈవిభాగాని కి చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మూడు రౌండ్ల ఎంపిక విధానంలో 12 మంది విద్యార్థినులు మూడు రౌండ్లను ఎదుర్కొని 2.52 ఎల్.పి.ఏ. ప్యాకేజీగా ఉద్యోగాలకు ఎంపికయ్యారు. దీంతో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాలలో 12 మంది ఈసీఈ విభాగానికి చెందిన అమ్మాయిలు మంచి ప్యాకేజీ తో చెన్నయ్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలు పొందడం గర్వించదగ్గ విషయమన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ జి.సురేష్ , కళాశాల ఏఓ జీ.రమేష్ బాబు, ఈసీ.ఈ.విభాగఅధిపతి కె.వేణుగోపాల్, ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

పూరి గుడిసెలు దగ్ధం

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలంలోని డీసిపల్లిలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పొగాకు బ్యారన్‌ల వద్ద కూలీల ఏర్పాటు చేసుకున్న పది పూరి గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి.ఈ ప్రమాదంలో ఒక ఆటో, మోటార్ బైక్, నాలుగు మొబైల్ ఫోన్లు నాలుగు గ్యాస్ సిలిండర్లు పేలి పోవడంతో మంటలు వ్యాపించాయి.అగ్నిప్రమాదం జరిగిన సమయంలో కూలీలు లేకపోవడంతో ప్రమాదంతప్పింది.ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వచ్చేలోపు గుడిసెలలో ఉన్న సామగ్రి కాలి బూడిదయ్యాయి. ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ అనీల్ కుమార్ యాదవ్, ఆత్మకూరు సిఐ గంగాధర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు దుస్తులను పంపిణీ చేసి ఆదుకుంటామని తెలిపారు.



పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

పని ఒత్తిడి తగ్గించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం ఎంపీడీఓ నాగేశ్వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భరత్ సింహ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలో జరిగే కార్యక్రమాలు, సచివాలయ నిర్వహణ ల వల్ల తీవ్ర మనో వేదనకు గురవుతున్నారన్నారు.మండలంలోని 24పంచాయతీలు ఉన్నాయన్నారు. 18మంది కార్యదర్శులుండగా కొందరు అదనపు పంచాయతీల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు.

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు మండలం, కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ జరుగుతున్నాయి. నాల్గవ రోజు బుధవారం రాత్రి వైభవంగా గరుడ వాహన సేవ జరిగింది.స్వామి అలంకార సేవ, మంగళనీరాజనం నిర్వహించారు. అనంతరం అర్చక పండితులు,యజ్ఞికులు, పారాయణికులు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య మేళ తాళాలతో అలంకార సేవలో గరుడవాహనంపై ఊరేగిన స్వామివారిని దర్శించుకుని భక్తులు పులకించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు దగ్గరుండి ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్యక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గరుడ సేవలో పాల్గొనడం ఆధ్యాత్మిక అనుభూతిని పొందినట్లుగా ఉందన్నారు. స్వామి బ్రహ్మోత్సవాలను టీటీడీ వేద పండితుల సూచనలతో ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.



నకిలీ ఎస్ఐ అరెస్టు

ప్రజాశక్తి-సంగం:సంగం లో నకిలీ ఎస్ఐ గా చెలామణి అవుతూ తిరుగుతున్న హరీష్ అనే వ్యక్తిని సంగం పోలీసులు అరెస్ట్ చేశారు. సంగం పోలీస్ స్టేషన్లో నకిలీ ఎస్ఐ అరెస్ట్ గురించి ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ , సిఐ వేమారెడ్డి మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. సంగం కొత్త చెక్ పోస్ట్ వద్ద నకిలీ ఎస్ఐ గా వేషధారణ చేసి వాహనాలు ఆపి రికార్డులు పరిశీలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు అరెస్ట్ చేశామని తెలిపారు.ముద్దాయి నుండి కారు, నకిలీ యూనిఫాం, బెల్ట్, సింహాలు,బూట్లు, నేం ప్లేట్ , టోపీ, నక్షత్రాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. సిద్దీపురం కి చెందిన హరీష్ అనే ముద్దాయి 2023 లో వచ్చిన ఎస్ఐ ఫలితాల్లో సెలెక్ట్ అయ్యానని నమ్మించి.. నకిలీ ఎస్ఐ వేషధారణ వేసి మోసం చేస్తూ తిరుగు తున్నాడని తెలిపారు. సైజుకు తగ్గట్టు ఎస్సై యూనిఫాం లు కుట్టించుకుని బెల్టుసింహాలు,బూట్లు, నేం ప్లేట్ , టోపీ,నక్షత్రాలు తయారు చేయించుకుని నకిలీ ఎస్సై గా చెలామణి అవుతూ పలు ప్రాంతాలలో వాహనాలు నిలిపి నగదు వసూళ్లకు పాల్పడుతున్నాడని వెల్లడించారు. ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు. డిజిటల్ అరెస్ట్ లను ఎవరూ నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.డిజిటల్ అరెస్ట్ లో గురించి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, సిబ్బందిని అభినందించారు.



మాట్లాడుతున్న డాక్టర్

తలసేమియా నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: పిల్లలలో వచ్చే ప్రాణాంతక వ్యాధి "తలసేమియా" పై అందరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ వైద్యాధికారిణి డాక్టర్.బి.రమ్య పేర్కొన్నారు. గురువారం ఇందిరానగర్‌లోని సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రాథమికోన్నత పాఠశాలలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిపై అవగాహన ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.సుగుణ ఆధ్వర్యంలో 7, 8 తరగతుల విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రమ్య మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన నెలల వ్యవధిలోనే బయటపడే ఈ వ్యాధి వల్ల పిల్లల ఆరోగ్యపరిస్థితి దయనీయంగా మారుతుందన్నారు. .కార్యక్రమంలో 150 మందికి ఉచిత రక్తగ్రూపు పరీక్షలు చేశారు. డాక్టర్ మదన్, ఉపాధ్యాయులు చామంచెట్టి, కవిత, టీం సేవదర్ ప్రణీత్, హరిచందన, రెడ్ క్రాస్ రక్తకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

గోదాముల వద్దనే కల్లాలు ఏర్పాటు చేయాలి



నెల్లూరు రూరల్‌లో



కావలిలో



ముత్తుకూరులో



కోవూరులో



విడవలూరులో

ప్రజాశక్తి-కోవూరు
మండలంలోని పాటూరు గ్రామంలో ప్రజా సమస్యల సాధన కోసం జరుగుతోన్న సిపిఎం ప్రజాచైతన్యయాత్ర గురువారం ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ పడుగుపాడు సొసైటీ నాబార్డు నిధులు సహకారంతో నిర్మించిన గోదామును పరిశీలించారు. అయితే 44 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేసిన గోదాములు రైతులు వినియోగించుకోడానికి ధాన్యం ఆరబోసుకోనుటకు కల్లాలు లేవన్నారు. దీంతో రైతులు ధాన్యాన్ని దాచుకోవడానికి ఇబ్బందికరంగా ఉందన్నారు. ఇది చూచిన రైస్ మిల్లర్లు తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారన్నారు. కోవూరు నియోజకవర్గ మొత్తమ్మీద కోట్ల రూపాయల విలువ చేసే గోదాము నిర్మాణం జరిగిన రైతులకు ప్రయోజనకారంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి ని పెట్టి ధాన్యం ఆరబోసుకునే కల్లాలకు స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం దాచుకున్న ప్రతి రైతుకూ సబ్సిడీపై రుణాలు అందించాలన్నారు. ఎరువులు, పురుగు మందులు గోదాముల్లోకి అందుబాటులోకి తీసుకొచ్చి ఆర్‌బికె కేంద్రాల ద్వారా రైతుకు వచ్చే ఇబ్బందులను పరిశీలించి వ్యవసాయాన్ని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వవ్వేటి మల్లికార్జున్ రెడ్డి, పూనమల్లి జానకిరామ్, షేక్ ఆఫ్రోజ్, గండవరపు విజయ్ కుమార్, ఊటుకూరు వెంకట రమణయ్య, నెల్లూరు మణి, సురేష్, షేక్ ఎజ్దానీ, చాన్‌బాషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి:ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర 18వ వార్డులో బుధ, గురువారాలు, రెండు రోజులు సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగితెలుసు కోవడం జరిగింది. ప్రజలు తెలిపిన సమస్యలను గురువారం సిపిఎం నాయకులు 18వ వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ కనపర్తి వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్ర 18వ వార్డులో 10, 11 తేదీలలో ఇంటింటికి వెళ్లి సిపిఎం కార్యకర్తలు సమస్యలను అడిగి తెలుసుకున్నారన్నారు. ఎక్కువ మంది ప్రజలు కరెంటు బిల్లులు చాలా ఎక్కువ వచ్చాయని, ఇంటి పన్నులు, నీటి పన్నులు కూడా ఎక్కువ వచ్చాయని ఈ బిల్లులు కట్టాలంటే చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని వాపోయా రన్నారు. రోజు నిత్యం కూలి పనులు చేసుకుని జీవించే వాళ్ళమని, ఇంత ఎక్కువ వచ్చినటువంటి బిల్లులు కట్టే పరిస్థితి కష్టంగా ఉందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించి వారి ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై కృష్ణమోహన్, జి.మధుసూదనరావు, బి.కృష్ణయ్య, నాయ కులు షేక్. అమీర్ బాషా తో పాటు అక్కడి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతోన్న ప్రజా చైతన్య యాత్రల 6వ రోజు పర్యటనలో భాగంగా మాదరాజ గూడూరు గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా గ్రామంలోని కట్ట కింద పోరంబోకు భూములను 65 ఎకరాలను సాగు చేసుకుని జీవిస్తున్నారన్నారు. గతంలో ఆన్లైన్లో ఎక్కించి బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చే వారిని కానీ ప్రస్తుతం అడంగల్ లో ఎక్కించకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కాబట్టి ఆన్లైన్లో ఎక్కించి డికెటి పట్టాల మంజూరు చేయాలని కోరారు. అనంతరం గ్రామస్తులు గడ్డి వాములు, వరి ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు శుభ్రం చేసుకున్న స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండలం కమిటీ సభ్యులు ఎంవి రమణ, శ్రీపతి వెంకయ్య, మబ్బు పుల్లయ్య, మరిమేసి కామాక్షయ్య, శ్రీధర్, జమళ్ళ చంద్రశేఖర్, జమ ళ్ల సందీప్, పసల వెంకటరమణయ్య, కొర్ర పాపయ్య, సాదేపల్లి ఏడుకొండలు, మేడబల్లి పెంచలయ్య, మబ్బు ధనుంజయ, మబ్బు కేశవులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు: మండలంలోని సీతారెడ్డి తోపులో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం గురువారం జరిగింది. ప్రజలు అనేక సమస్యలను సిపిఎం యాత్ర దృష్టికి తీసుకొచ్చారు. గత 50 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న 84 ఎకరాల భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, సీలింగ్ భూముల్లో పోతున్న భారత్ పెట్రోలియం పైప్ లైన్ ను వ్యతిరేకించాలని, పరిశ్రమల నుండి వెలువడే దుమ్ము ధూళి బూడిదను ఆపాలని, ఉపాధి హామీ పనులు చూపించాలని, ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్, బ్రహ్మ దేవి మోహన్ రావు, నెల్లూరు సుధాకర్, ఇమామ్ సాహెబ్, ఎడవల్లి సుబ్బరామయ్య, సుభాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు: మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారం కోసం దళాలుగా ఏర్పడి ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తలారి సురేష్, మండల కమిటీ సభ్యులు ఎస్‌కె ఖాదర్ మస్తాన్, పరంధామయ్య, పార్టీ సభ్యులు బండ్ల రమేష్, దాసర రమేష్, నిమ్మల శ్రీకాంత్, పంది సురేంద్రబాబు, పాల్గొన్నారు.

వైసిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలి


ప్రజాశక్తి-కోవూరు:వైసిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019-2024 మధ్య కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 18.04 లక్షల గృహాలు మంజూరు చేయగా, గత వైసిపి ప్రభుత్వం కేవలం 5.87 లక్షల గృహాలు మాత్రమే పూర్తి చేసిందన్నారు. 12.20 లక్షల గృహాలు అసంపూర్తిగా విడిచిపెట్టారు.గృహ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా దారి మళ్లించడంతో, రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకం పూర్తిగా కుంటు పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1.80 వేలను మాత్రమే ఇస్తూ అది వైసిపి ప్రభుత్వం ఇచ్చినట్లుగా జగనన్న గృహ నిర్మాణ పథకం అని పేరు పెట్టుకొని, తామే ఇచ్చినట్లు ప్రచారం చేసుకొన్నారు.2014 -19 మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఒక్కొక్క గృహానికి రూ.2.5 లక్షలు ఇవ్వగా,తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1.80 మాత్రమే ఇచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత వారికి బకాయిలు చెల్లిస్తామని చెప్పారు.వీలైనంత తొందరగా వారికి బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కలికి సత్యనారాయణ రెడ్డి, ఇంటూ రు విజయ్, బుదవరపు శివకుమార్, ఇందుపూరు మురళీ కృష్ణారెడ్డి, గుంజి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వరెడ్డి

అనాథ మహిళకు అంత్యక్రియలు

ప్రజాశక్తి-బిట్రగుంట:పది రోజుల క్రితం కోవూరు మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ ఎవరూ ఆదరించక రోడ్డుపై పడి ఉన్న వెంకటరమణమ్మ (38)ను కోవూరు ఆశ వర్కర్ సాయంతో బోగోలు మండలం, భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు , భవాని లు చేరదీసి ఆదరించారు. నయం కాని వ్యాధితో బాదపడుతున్న వెంకటరమణమ్మ కు మంచి వైద్యం చేయించినా ఫలితం లేక బుధవారం తెల్లవారు జామున చనిపోయింది .తన బంధువులకు సమాచారమివ్వాలని సింహాద్రి రావు ఎంతప్రయత్నించినా అయిన వారు ముఖం చాటేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ వెంకట రమణమ్మ అనాథ అయినా తన బిడ్డలా చూసుకున్నా ఫలితం లేక పోయిందని, అనాథ మహిళకు అన్నీతామై అంత్యక్రియలు చేయడం పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నామన్నారు.



విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి:విద్యార్థుల ఆంగ్ల విషయ సామర్థ్యాలను మండల విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అందులో భాగంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల ఆంగ్ల విషయ సామర్థ్యాలను పరిశీలిస్తూ1,2వ తరగతి విద్యార్థులకు ఆల్ఫాబెటికల్స్ గుర్తించి వ్రాసే విధంగా 3,4,5 తరగతుల విద్యార్థులు చిన్నచిన్న ఆంగ్ల పదాలను చదివి రాసే విధంగా తర్ఫీదు ఇవ్వాలని చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును పరిశీలిస్తూ విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి ప్రతిరోజు మెనుప్రకారము భోజనము రుచిశుచికరముగా భోజనము తయారు చేయవలెనని వంటనిర్వాహకులకు సూచించి అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు వి.జ్యోతి పాల్గొన్నారు.

సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్యకు "మహాత్మా గాంధీ స్మారక పురస్కారం"

ప్రజాశక్తి-కావలి.:విలక్షణ దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్యను మరో అత్యున్నత పురస్కారం వరించింది. భువనేశ్వర్ ఒడిస్సా కు చెందిన ప్రముఖ సేవాసంస్థ తిక సంస్థ ఫేమస్పీపుల్ఇండియా వారు దర్శకుడు పిసి ఆదిత్యను ప్రముఖ వ్యక్తిగా గుర్తించి "మహాత్మా గాంధీ స్మారక విశిష్ట" వ్యక్తిగా అవార్డును ప్రకటించారు. గురువారం ఈవిశిష్ట పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్రటూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ ప్రముఖ సంఘ సేవకులు"శ్రీఉప్పలశ్రీనివాసగుప్తా" చంద్రఆదిత్యను సత్కరించి, మహాత్మా గాంధీ స్మారక పురస్కారం అందజేసి అభినందించారు.

పట్టుదలతో ఏదైనా సాధించొచ్చు

ప్రజాశక్తి-కావలి.:పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని ధైర్యంతో ముందుకు సాగితే విజయం తప్పక వరిస్తుందని వై.సి. వెంటోరియస్ గ్రూప్స్ సీ.ఈ.ఓ చిన్ని యశోవర్ధన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో సాయి భక్త మండలి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, చిన్ని యశోవర్ధన్ ను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సాయి భక్త మండలి సభ్యులు ఏ రామకృష్ణ, జీ.వీ.ఎస్ ప్రసాద్, కె.వి.ఎన్ కుమార్, కె.వి కృష్ణ మోహన్ రావు పాల్గొన్నారు.

ఏప్రిల్ 15వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలి

ప్రజాశక్తి-కావలి:కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. సుశీల్ కుమార్ ప్రియా సమాచారం మేరకు, పాలీసెట్-2025 (పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) రిజిస్ట్రేషన్ 2025 మార్చి 12 నుండి ప్రారంభ మైంది. అభ్యర్థులు 2025 ఏప్రిల్ 15 లోపు తమ అప్లికేషన్‌ను సమర్పించాలి. రిజిస్ట్రేషన్ ఫీజు ఎస్ సి/ఎస్.టి. కి వంద రూపాయ లు బిసి, ఓసిలకు 400 రూపాయలు అని తెలియ పరిచారు. పరీక్ష తేదీ 2025 ఏప్రిల్ 30గా నిర్ణయించబడింది. కావలి లో రెండు పరీక్షా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

విద్యార్థుల వీడ్కోలు సభ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:పట్టణంలోని రత్నం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోల కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆనవాయితీగా పాఠశాల స్థాయిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి చదువుతూ పాఠశాలను విడిచి వెళ్లే విద్యార్థులను అభినందిస్తూ వీడ్కోలు సభ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. 10వ తరగతి విద్యార్థులు 9వ తరగతిలో ఉన్న విద్యార్థులకు దిశ, నిర్దేశం చేస్తూ వీడ్కోలుగా పలికారు.

కుట్టుమిషను బహూకరణ

ప్రజాశక్తి-కావలి:పట్టణంలోని కావలి కాటన్ స్టోర్ యజమాని పాలిశెట్టి.శ్రీనివాసులు - సునీత దంపతుల మనవడు గౌతమ్ కుమార్ - గౌతమి దంపతుల కుమారుడు చిరంజీవి చాణక్య రామ్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా గురువారం కావలి పట్టణం తుపాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాల యంలో ఉచితంగా కుట్టుశిక్షణ నేర్చుకుం టున్న నిరుపేద మహిళ షేక్. సుల్తాన్.బీబీకి స్వయం ఉపాధి నిమిత్తం కుట్టుమిషను బహుకరించారు.

పట్టుదలతో చదవాలి

ప్రజాశక్తి-మర్రిపాడు:జన్మనిచ్చిన తల్లిదండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న కలలను సాకారం చేసి వారి రుణం తీర్చుకునే దీక్షతో పట్టుదల, ఆత్మస్థైర్యంతో చదివి విజయం సాధించాలని మండల గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ నారాయణరావు ఆకాంక్షిం చారు. గురువారం వారి కుమారుడు దివానపు లోకేష్ కుమార్ జ్ఞాపకార్థం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న 40మంది విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని టీడీపీ మండలాధ్యక్షులు అరికట్ల జనార్ధన్ నాయుడు, ఎంపీడీఓ నాగేశ్వర ప్రసాద్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయు రాలులక్ష్మీదేవి, అధ్యాపక సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

తిరునాళ్లకు బస్సులు నడుపుతాం

ప్రజాశక్తి-కావలి:కొండబిట్రగుంట తిరునాళ్ల సందర్భంగా శనివారం బస్సులు నడుపుతామని కావలి ఆర్‌టిసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతేడాది కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు గరుడసేవ, తెప్పోత్సవం, స్వామివారి కళ్యాణం జరిగే మూడు రోజులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుతామని తెలిపారు.ఈ సంవత్సరం కూడా సదరు సేవలు నిర్వహించే దినాలైన బుధ, గురు, శుక్రవారం లలో బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు.

బయో సెన్సార్ కీలకపాత్ర

ప్రజాశక్తి-కోవూరు :ఆధునిక వైద్య సేవా రంగంలో బయో సెన్సార్ కీలకపాత్ర పోషిస్తుందని బెంగళూరుకు చెందిన ఐ.ఐ.ఎస్ ల్యాబ్ రీసెర్చ్ కాలర్ ఎం కామాక్షి తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఈసీఈ మెకానికల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బయో సెన్సార్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె నందీప్ కుమార్ మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థులు రుణాత్మకమైన సమాజానికి ప్రయోజనాలు కల్పించే అంశాలపై పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కలిగిరి :మండల కేంద్రమైన కలిగిరిలో జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ నేతృత్వంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి కలిగిరమ్మ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అధ్యక్షులు బండారు మాట్లాడుతూ ప్రజాసేవే ముఖ్యమని పదవులు ముఖ్యం కాదని రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, దుంపలగడ్డ రవి, కోసూరు సురేష్, సునీల్, పొన్నంనాగేశ్వరరావు, బండారు గోవిందులు, చల్ల వెంకీ పాల్గొన్నారు

సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధంపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశ మందిరంలో కావలి నియోజకవర్గ శాసన సభ్యులైన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి మున్సిపల్ కమిషనరు జి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని రకాల వ్యాపారస్తులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం గురించి తెలియపరిచారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గురించి బయోడీగ్రేబుల్ కవర్లు, జూట్ బ్యాగుల సంస్థలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు.

ముగిసిన అంగన్‌వాడీ శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-మర్రిపాడు:స్థానిక ఉన్నత పాఠశాలలో అనంతసాగరం అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలోని మర్రిపాడు బ్రాహ్మణపల్లి సెక్టర్ల పరిధిలోని అంగన్వాడి వర్కర్ల శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఈ ముగింపు శిక్షణ తరగతుల లో అంగన్ వాడీ సూపర్వైజర్లు శారదమ్మ, కస్తూరమ్మ పాల్గొని పోషన్ బి పడాయిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు లక్ష్మి,పాల్గొన్నారు.

పేటలో గంధమహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:స్థానిక హజరత్ మీర్జా అలీబేగ్ స్వామివారికి గంధమహోత్సవం సందర్భంగా రెండవ రోజైనా గురువారం దీపాలంకరణ కార్యక్రమాన్ని దర్గా నిర్వాహకులైన మొగల్ షానవాజ్, నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం 200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

టైలరింగ్ శిక్షణ కోసం దరఖాస్తు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగా మండల పరిధిలో వివిధ కార్పొరేషన్ల ద్వారా 82 మందికి టైలరింగ్ లో శిక్షణిచ్చి కుట్టు మిషన్ అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని కాపు కులస్తులకు నాలుగు, కమ్మ కులస్తులకు 13, రెడ్డి సామాజిక వర్గానికి 18, ఈ బీసీలకు 12, ఆర్య వైశ్యులకు కలిపి 5, బ్రాహ్మిణ్ 4, క్షత్రియ కులస్తులకు ఒక్కరికి, బీసీలకు 25 మొత్తం 82 కుటుంబాలకు చెందిన వారికి అవకాశం కలుగుతుందని తెలిపారు.

విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:పట్టణంలోని డిగ్రీ కళాశాలలో బిసిఏ గ్రూపుకు చెందిన విద్యార్థిని కీర్తి సిజిఐ కంపెనికి 3.8 లక్షల ప్యాకేజీతో ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం కళాశాల ప్రాంగణంలో కీర్తిని అభినందించేందుకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ కళాశాల వారు అందించిన ప్రోగ్రాంతో ప్రముఖ కంపెనీ అయిన ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంద న్నారు.కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, కళాశాల డైరెక్టర్ ప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలంలోని డి సి పల్లిలో పొగాకు వలస కూలీల పూరి గుడిసెలు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలివెంగయ్య, మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా సంఘటన జరిగిన గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించి వారికిరూ 5 వేల ఆర్థిక సహాయం చేశారు. సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులను మండల అధికారులు ఆదుకోవాలని కోరారు. డిసిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి వీరయ్య, బొల్లాపల్లి సుధాకర్, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.